క్లుప్తంగా

నేడు మండల సభ

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 26న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండల సర్వసభ్య సమావేశం నేడు(శుక్రవారం) మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ప్రజలంతా బీజేపీ వైపే'

చిల్పూరు: ప్రధాని మోదీ అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతోనే ప్రజలంతా నేడు బీజేపీ వైపే చూస్తున్నారని పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్ అన్నారు. మండలంలోని నష్కల్ స్టేజీ వద్ద గురువారం వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా వరంగల్‌కు కార్యకర్తలతో తరలివెళ్లే ముందు ఆయన మాట్లాడారు. నాయకులు వెలిశాల శ్రీనివాస్, గుంజె రఘుపతి, పన్నీరు అశోక్, తాళ్లపల్లి లింగమూర్తి, తోట రంజిత్, తోట శ్రీనివాస్, కాదుగాయ రమేష్, అశోక్ పాల్గొన్నారు.

అరూరి నామినేషన్‌కు తరలిన బీజేపీ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ నామినేషన్ సందర్భంగా ఘన్‌పూర్ పట్టణ బీజేపీ బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం హనుమకొండకు తరలివెళ్లారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, జఫర్‌గడ్ మండల ఇన్‌చార్జ్ గట్టు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో క్లూయిజర్లు, టాటాఏస్ వాహనాల్లో తరలివెళ్లారు. గట్టు క్రిష్ణగౌడ్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించగా పార్టీ శ్రేణులు జై బీజేపీ, జైజై బీజేపీ అంటూ నినాదాలు చేపట్టారు. నాయకులు తాళ్ళపెల్లి శ్రీనివాస్‌గౌడ్, తాటిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎం.రజిత, మునిగెల శ్రీధర్, రావు రమేష్, విక్రమ్, సంపత్ తదితరులు ఉన్నారు.

'ఇండియా కూటమికే సీపీఎం మద్దతు'



పాలకుర్తి: మతోన్మాద బీజేపీని ఓడించేందుకు పార్లమెంటులో ఇండియా కూటమికే తమ మద్దతు తెలుపుతున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.డీ అబ్బాస్ అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కులాల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పేదల పక్షాన పోరాడే వారిని గెలిపించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, చిట్యాల సోమయ్య, పొదల నాగరాజు. ఎం.డీ షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మహేందర్ పాల్గొన్నారు.

దోమల నివారణతో మలేరియా దూరం



కొడకండ్ల: అవగాహన ర్యాలీలో వైద్య సిబ్బంది



పాలకుర్తిలో..



ఘన్‌పూర్‌లో..

కొడకండ్ల: దోమలను నివారించుకోవడం ద్వారా మలేరియా దరి చేరకుండా జాగ్రత్త వహించవచ్చని వైద్యాధికారి హరికృష్ణ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించడం, మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని, దోమలతోనే మలేరియా వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని, దోమలను నిర్మూలించుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ దయాకర్, వైద్య సిబ్బంది రమేష్, ఏలీషా, సైదమ్మ, ఆశ కార్యకర్తలు శారద, శ్రీదేవి, ధనలక్ష్మి, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.

దోమలను అరికట్టాలి

పాలకుర్తి టౌన్: దోమలను అరికట్టి వ్యాధులు రాకుండా చూడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ స్ఫూర్తి స్పందన అన్నారు. గురువారం పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఎస్ లిల్లీ డెబోరా, ఎమ్ ఎచ్‌పిఎస్ చందర్, ఇంద్రాణి, వేణు కుమార్, సల్మాన్ రాజ్, లత, శ్రీదేవి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో మలేరియా నిర్మూలన ర్యాలీ

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సంధ్య, వైద్యులు వీరాంజనేయులు, శంకర్, సుమన్, సంధ్యారాణి, సౌక్య, రవికుమార్, సీహెచ్‌ఓ సాంబయ్య, జునేది తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: దోమల నివారణతో పలు రోగాలు దరి చేరవని మండల వైద్యాధికారి రాజపురి రవితేజ అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం అవగాహన మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ భాగ్యమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనాథ్, ఏఎన్‌ఎం వసంత, ఆశా వర్కర్లు జ్యోతి, లక్ష్మి, అనిత, పుష్ప, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాల్లో విద్యాకుసుమాలు



హక్షన



వైష్ణవి



తల్లితో సాయిచరణ్

స్టేషన్‌ఘన్‌పూర్: పేద కుటుంబాలకు చెందిన విద్యాకుసుమాలైన కె.హక్షన, కె.వైష్ణవి ప్రభుత్వ కళాశాలల్లో చదివి ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ధర్మసాగర్ మండలం నారాయణగిరికి చెందిన ఎల్లయ్య, యాకలక్ష్మి కుమార్తె హక్షన ఘన్‌పూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ బైపీసీ చదివింది. ఎల్లమయ్య మత్స్యకారుడిగా పనిచేస్తుండగా యాకలక్ష్మి కూలీ పనిచేస్తోంది. వారి పెద్ద కుమార్తె లావణ్య నర్సింగ్ చేస్తుండగా చిన్న కుమార్తెను కష్టపడి చదివిస్తున్నారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తించిన హక్షన కష్టపడి చదివి బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో 1000 మార్కులకు గాను 979 మార్కులు సాధించి అందరి మన్ననలు పొందుతోంది.

మైనార్టీ కళాశాల నుంచి..

పేద కుటుంబానికి చెందిన కె.వైష్ణవి స్థానిక ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలలో చదువుతూ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగం నుంచి ఉత్తమ మార్కులు సాధించింది. 1000 మార్కులకు గాను 973 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన నాగరాజు, లక్ష్మిల కుమార్తె 6వ తరగతి నుంచి స్థానిక మైనార్టీ స్కూల్‌లో చదివింది. నాగరాజు కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కుమార్తెను కష్టపడి చదివిస్తున్నాడు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదివిన విద్యార్థిని వైష్ణవి ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాగా చదివి ఇంజనీర్ కావడమే తన లక్ష్యమని విద్యార్థిని తెలిపింది.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన వ్యవసాయ కూలీ కుమారుడు

ఇప్పగూడెం గ్రామానికి చెందిన మందపురం సాయి చరణ్ అనే విద్యార్థి ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 958 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చాటాడు. ఘన్‌పూర్ ప్రభుత్వ మాడల్‌స్కూల్‌లో చదివి ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించడం విశేషం. వివరాలు ఇలా ఉన్నాయి. ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఎల్లగౌడ్, సునీతల కుమారుడైన సాయిచరణ్ స్థానిక మాడల్‌స్కూల్‌లో ఇంటర్ చదివాడు. కాగా, తండ్రి అనారోగ్యంతో తొమ్మిది నెలల క్రితం మృతిచెందాడు. అయినా తల్లి వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుమారుడిని చదివించింది. తండ్రి మృతి చెందిన బాధను దిగమింగుకుంటూ తల్లి కష్టాలను తీర్చాలనే తపనతో బాగా చదివి ఉత్తమ మార్కులు సాధించి అందరి మన్ననలు పొందుతున్నాడు.

భువనగిరికి తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



జనగామ: భువనగిరికి తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బచ్చన్నపేట: వాహనాలను ప్రారంభిస్తున్న ఇర్రి రమణారెడ్డి



కొడకండ్ల: బీఆర్‌ఎస్ సభకు..

జనగామ: భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం తరఫున రోడ్ షో నిర్వహించేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో గురువారం జనగామ నియోజకవర్గం నుంచి వేలాది మంది తరలి వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో క్యామ మల్లేశం విజయం తథ్యమన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు గడిచి పోతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేరక పోవడంతో ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఎంపీ ఎలక్షన్‌లో గులాబీ పార్టీకి పట్టం కట్టేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. ఊరూరా బీఆర్‌ఎస్ శ్రేణులు కంకణబద్ధులై క్యామ మల్లేశం గెలుపు కోసం శ్రమిస్తున్నారని, ఇదే స్ఫూర్తిని ఓటింగ్ రోజు వరకు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

బచ్చన్నపేట: భువనగిరిలో రోడ్ షోలో పాల్గొనేందుకు మండల కేంద్రం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు గురువారం భారీగా తరలివెళ్లారు. కార్యకర్తల వాహనాలకు రైతుబంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు బొడిగం చెంద్రారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: కేసీఆర్ రోడ్‌షోకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. తరలివెళ్లేముందు పలు గ్రామాల్లో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామి, ఎడ్ల శ్రీనివాస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు.

సమావేశానికి తరలిన నాయకులు

కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం తొర్రూరులో నిర్వహించిన బీఆర్‌ఎస్ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపన పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్: పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి తదితరులు



మొక్కులు చెల్లించుకుంటున్న శ్రీనివాస్

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి, గ్రామదేవత ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. బుధవారం రాత్రి ముదిరాజ్ కులస్తులు, మహిళలు పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లికి బోనాలు సమర్పించి ఘనంగా పూజలు చేపట్టారు. పెద్దమ్మతల్లి –ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పురోహితులు, వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోయుక్తంగా, అంగరంగవైభవంగా పెద్దమ్మతల్లి, ఎల్లమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ లింగనబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, నాయకులు బెలిదె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఛాగల్లులో..

మండలంలోని ఛాగల్లు గ్రామంలో జరుగుతున్న ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, కనకం రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ చాతరపరశురాములు, కుల పెద్దమనుషులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా మొదటి రోజు గురువారం గంగ తెప్పోత్సవం, గంపలు తీసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటయ్య, ఆశయ్య, అధ్యక్షుడు ఐలయ్య, శ్రీనివాస్, అశోక్, సారయ్య, ఉపేందర్, రాజు, యాదగిరి, ఆశయ్య, మహేందర్, ఒగ్గు పూజారి బర్మా రాము, గణేష్ పాల్గొన్నారు.

దేవరుప్పులలో గజస్తంభ పునఃప్రతిష్ఠాపన

దేవరుప్పుల: మండల కేంద్ర నామకరణానికి ప్రతీకగా ఏటా నిర్వహించే ఉప్పల మల్లన్న జాతర పురస్కరించుకొని శ్రీ భ్రమరాంభమల్లికార్జునస్వామి ఆలయంలో గురువారం గజస్తంభ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. జాతరలో భాగంగా ఆలయ పూజారీ పెద్దాపురం వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో వేద బ్రహ్మణులు శానిగొండ శివ కుమార్‌శర్మ, ఘనపురం సుమంత్, కొండప్రోలు శ్రీకాంత్, విజయ్ శర్మ, ఉప్పల రమేష్‌శర్మ, మోటకొడూరు శ్రీనివాసశర్మలు ప్రత్యేక అభిషేక పూజల్లో భాగంగా జలాధీ, ధాన్యాది ,ఫలాది, పుష్పాది, శయనాది పూజలు నిర్వహించారు. మునగాల ఉమాప్రకాష్ బ్రదర్స్ కుటుంబ సభ్యులచే హోమయజ్ఞ పూజలు చేయించారు.

బీరప్ప ఆలయంలో హోమం

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో కురుమ కులస్తులు నూతనంగా నిర్మించిన బీరప్ప, కామరాతి ఆలయంలో గురువారం హోమాలు, యజ్ఞాలను నిర్వహించారు. ఈ హోమాల్లో పలువురు దంపతులు కూర్చున్నారు. కార్యక్రమంలో అర్చకులు, నాయకులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు పూజలు

చిల్పూరు: కొండాపూర్ నిర్వహిస్తున్న దుర్గమ్మ ఉత్సవాల్లో గురువారం లింగంపల్లి సమ్మక్క–సారలమ్మ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోతె శ్రీనివాస్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి గురువారం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కండ్లకోలు బాలరాజు, మాజీ డైరెక్టర్ గాలి ప్రవీన్, గాలి రాజు, పుట్టరాజు తదితరులు ఉన్నారు.

ఓటరు స్లిప్పులు అందజేయాలి



జఫర్‌గఢ్: బీఎల్‌ఓలతో మాట్లాడుతున్న ఆర్డీఓ



ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న అధికారులు

జఫర్‌గఢ్: ప్రతి ఓటరుకు స్లిప్పులను అందజేయాలని ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్‌ఓలతో ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు ఓటరు స్లిప్పులను ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేయాలన్నారు. అనంతరం గ్రామ శివారు నల్లబండ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన సందర్శించి వాహనాల తనిఖీని పరిశీలించారు. అలాగే జఫర్‌గఢ్, తిమ్మంపేట, మాసిరెడ్డిగూడెంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తహసీల్దార్ ఆంజనేయులు, డీటీ హరిప్రసాద్, ఆర్ఐ అనిల్‌బాబుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త పోలింగ్ కేంద్రాల పరిశీలన

రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మితండ, అయ్యవారిగూడెంలలో ఏర్పాటు చేసిన కొత్త పోలింగ్ కేంద్రాలను స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్న గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ యుగందర్, ఏఆర్ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నర్మెట: ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చిట్టీల పంపిణీని మండల కేంద్రంలో అధికారులతో కలిసి ప్రారంభించిన ఆయన మాట్లాడారు. ఎంపీఓ అరవింద్ చౌదరి, పంచాయతి కార్యదర్శి శ్రీధర్, బిల్ కలెక్టర్ చిర్రవెంకట్ రెడ్డి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

● కడుపులో కణతితో బాలిక అవస్థలు



అనారోగ్యంతో బాధపడుతున్న సమీరా

బచ్చన్నపేట: రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం రావడంతో అనారోగ్యానికి ఆస్పత్రులకు లక్షలు ఖర్చు పెట్టే స్థోమత లేక అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన షేక్ ఫాజిల్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఎనిమిది నెలల క్రితం భార్య అజీమా అనారోగ్యంతో మృతి చెందింది. ప్రస్తుతం పెద్ద కూతురు సమీరా జనగామలోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా సెకండియర్ చదువుతోంది. ఆరు నెలల క్రితం కడుపులో కణతి ఏర్పడింది. దానికి రూ. 6 లక్షలు ఖర్చు చేసి వైద్యులతో తొలగించారు. అప్పటి నుంచి బాగానే ఉన్న సమీరా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అన్నం సరిగా తినడం మానేసింది. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించగా కణతి మళ్లీ పెరిగి మూత్రనాళానికి అడ్డు వచ్చిందని తెలిపారు. మూత్రం బయటకు వెళ్లకుండా కిడ్నీల్లోకి వెళ్తోందన్నారు. తొందరగా కణతిని ఆపరేషన్ చేసి తొలగించకుంటే పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు సూచించారు. ఆపరేషన్‌కు మళ్లీ ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారన్నారు. దాతలు తన కూతురు ఆపరేషన్‌కు సహకరించాలని షేక్ ఫాజిల్ కోరుతున్నారు.

సమీరాకు ఆర్థికసాయం ఫోన్ పే నంబర్ 7287082239కు పంపించాలని తండ్రి షేక్ ఫాజిల్ వేడుకుంటున్నాడు.

సంక్షిప్త సమాచారం

అధికార ప్రతినిధిగా బైరగోని ఆంజనేయులు



నర్మెట: కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా వెల్దండకు చెందిన మాజీ సర్పంచ్ బైరగోని ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియామక పత్రాన్ని గురువారం అందజేసినట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో నియామకానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కృషిచేసిన నాయకులకు ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గంగం నర్సింహారెడ్డి, భూక్య జయరాం, సీనియర్ నాయకులు చెవుల పరశురాములు, దన్నారపు వీరారెడ్డి, కూకట్ల చంద్రమౌళి, నర్సింహులు, ఉమాకర్ పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ

కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించినట్లు తహసీల్దార్ అంజయ్య తెలిపారు. బీఎల్‌ఓల ద్వారా ఆయా బూత్‌ల్లోని ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను అందిస్తున్నామని, ఓటర్లు వాటిని భద్రంగా ఉంచుకొని మే 13న జరిగే ఓటింగ్‌లో వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు.

ఎస్సైకి త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ అందజేత

రఘునాథపల్లి: త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎస్సై నరేష్‌కు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యుడు కొన్నె ఉపేందర్ అందజేశారు. క్యాలెండర్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెరుగు రామరాజు, కొన్నె నాగలక్ష్మి, అమృత, మణెమ్మ, సావిత్రి తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన ఇల్లందుల ఎల్లయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని గురువారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రడపాక డానియల్, రడపాక రైమాన్, రవి, సామేల్, దేవదాసు ఉన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య తండ్రి రామయ్య, పల్లగుట్ట గ్రామానికి చెందిన మోడెం ఉప్పలయ్య ఇటీవల మృతి చెందారు. కాగా గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయా గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన నర్ర శశికాంత్‌రెడ్డి(47) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కాగా పలువురు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చేసిన సామాజిక సేవలను కొనియాడారు.

బీఆర్‌ఎస్ నాయకుడి..

దేవరుప్పుల: మండలంలోని మాధాపురానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గుర్రం కొమురయ్య (56) గురువారం గుండెపోటుతో దుర్మరణం పొందారు. ఈయన మృతి పట్ల బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి, జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషమ్, మండల పార్టీ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి దయాకర్, రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్ , మాజీ సర్పంచ్ గుర్రం స్రవంతి క్రాంతి, ఎంపీటీసీ యాకు, మడికొండ ఎల్లయ్య, జోగు సోమనర్సయ్య తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఓనమాలు నేర్పే నిలయాలు అంగన్‌వాడీలు

దేవరుప్పుల: చిన్నారులకు ఆటపాటలతో ఓనమాలు నేర్పే నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి సూచించారు. మండలంలోని సీతారాంపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో చిన్నారులకు ఈసీసీఈడేను ఘనంగా నిర్వహించారు. ఏఎన్‌ఎం బి. పద్మశ్రీ,సిహెచ అన్నపూర్ణ, పి సువర్ణ, యాకలక్ష్మి పాల్గొన్నారు.

వాగ్వాదంతోనే సంపత్ హత్య..?

లింగాలఘణపురం : మండలంలోని కుందారం గ్రామానికి చెందిన జక్కుల సంపత్ హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. హత్యలో నిందితుడిగా ఉన్న పాలకుర్తికి చెందిన విక్రమ్ అలియాస్ కృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. పశువుల అమ్మకాల్లో వచ్చిన బేధాభిప్రాయం సంపత్ హత్యకు దారి తీసినట్లు సమాచారం. సంపత్ ఆంధ్ర, వైజాగ్ ప్రాంతాల నుంచి పాడి పశువులను కొనుగోలు చేసి స్థానికంగా విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో పాలకుర్తికి చెందిన విక్రమ్ యూ ట్యూబ్ చానల్ ద్వారా పశువుల విక్రయానికి సహకరిస్తుండగా సంపత్‌తోపాటు కొనుగోలుదారులు విక్రమ్‌కు కమీషన్ ఇచ్చేవారు. కాగా సంపత్ బంధువు కుమార్ పశువుల వ్యాపారం చేస్తుండడంతో ఇద్దరి మధ్య కొంత కాలంగా వివాదం నెలకొంది. విక్రమ్‌కుమార్ వద్ద ఉన్న తన పశువులను అమ్మడంతో సంపత్ ప్రశ్నించడంతో గొడవ జరిగింది. మద్యం మత్తులో మాటామాటా పెరిగి కారులో వస్తుండగానే సంపత్ గొంతుపై విక్రమ్ బలంగా కొట్టడంతో వాంతులు చేసుకొని మృతి చెందినట్లు తెలిసింది. పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

నామినేషన్ దాఖలు



లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి ప్రభాకర్ వరంగల్ ఎంపీ స్థానానికి స్వతంత్ర్య అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మోత్కుపల్లి ప్రభాకర్ ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కూడా స్వతంత్ర్య అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ చేయగా బీరువా గుర్తు రాగా 1,267 ఓట్లు వచ్చాయి. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతానని అన్నారు.

అంబేడ్కర్ విగ్రహ కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామంలో అన్ని కులాలు, యువజన సంఘాల వారితో కలిసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గాదె శ్రీధర్, ఉపాధ్యక్షులుగా మోటం ప్రభాకర్, జవ్వాజి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శులుగా గాదె ప్రణయ్, కడమంచి శ్రీహరి, పాలెపు సతీష్, జింక దిలీప్, గాదె రాజు, కోశాధికారులుగా కోల హరిక్రిష్ణ, గాదె రాకేష్, కళ్యం శివ, తిరుపతి, రామచంద్రు, రాజురెడ్డి, సలహాదారులుగా మాజీ సర్పంచ్ ద్యాగల ఉప్పలస్వామి, పురమాని ఐలోని, ఆదాం, యాకయ్య, ఆగారెడ్డి, ముఖ్య సలహాదారుడిగా గాదె రాములు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులు రాజేందర్, ప్రకాష్, భిక్షపతి, నరేష్, రవి, పరమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలపై ఆంక్షలు ఎత్తివేయాలి



సమావేశంలో పాల్గొన్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు

పాలకుర్తి టౌన్: ఆర్‌ఎంపీ, పీఎంపీలపై ఆంక్షలు ఎత్తివేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు లొంక మల్లేశం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు గత ప్రభుత్వం గుర్తించి 428 జీఓ ఇచ్చిందని తెలిపారు. జీఓ ప్రకారం ఏరియా ఆస్పత్రిలో వైద్యచికిత్సలపై వారు శిక్షణ పొందారని చెప్పారు. కొద్ది రోజులుగా అధికారులు వైద్య సేవలపై విచారణ చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండోట పెండోట వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్న, పి. సుధాకర్, సోమేశ్వర్, రాజశేఖర్, రాములు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.